మన సమగ్ర ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే... 5 PM

మంగళవారం , ఆగస్టు 18, 2026

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

https://epaper.prajavaani.net


## చిన్నారెడ్డిని పార్టీ నుంచి

# సస్పెండ్ చేయాలి



పోరాటం ఆగదని హెచ్చరించారు. వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో నిర్వహిం చిన పార్టీ కార్యక్రమం ఈ వివాదానికి ప్రధాన కేంద్ర బిందువైంది. ఆ సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిపై చిన్నారెడ్డి తీవ్ర స్థాయిలో అవినీతి ఆరోపణలు చేశారు. తన సహనం నశిస్తే మరో 'జీవన్‌రెడ్డి' తరహా తిరుగు బాటు చేస్తానని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై మేఘారెడ్డి తీవ్రంగా స్పంది స్తూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి చిన్నారెడ్డి తననే లక్ష్యంగా చేసు కుని నిరంతరం విమర్శలు చేస్తున్నా రని మండిపడ్డారు. చిన్నారెడ్డిపై మేఘారెడ్డి ఎదురుదాడికి దిగుతూ పలు ప్రశ్నలు సంధించారు. గతంలో సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని చిన్నారెడ్డికి టికెట్ ఎలా లభించిందో

తనపై చిన్నారెడ్డి అవినీతి ఆరోపణలు చేయడాన్ని తప్పుబట్టిన వనపర్తి ఎమ్మెల్యేఅధిష్ఠానానికి, సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తానని వెల్లడిచిన్నారెడ్డి బీఆర్ఎస్ నేతలకు సాయం చేస్తున్నారని ఆరోపణవనపర్తి కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు తారస్థాయికి చేరాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో గాంధీ భవన్‌ను ముట్టడిస్తామని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. చిన్నారెడ్డిపై అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకునే వరకు తన

చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడుసార్లు పోటీ చేసేందుకు ఆయన ఎవరికి డబ్బులు ముట్టజెప్పారో బహిర్గతం చేయాలని కోరారు. అలాగే, బీఆర్ఎస్ నాయకులకు పనులు చేసి పెట్టాలని చిన్నారెడ్డి ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని, వారికి ఫోన్లు చేస్తున్నారని మేఘారెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారమంతటిపై ఏఐసీసీ, పీసీసీ, పార్టీ క్రమశిక్షణ సంఘంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు మేఘారెడ్డి వెల్లడించారు.

# కొత్త పింఛన్ల పండగ.

**ఏడు రకాల పింఛన్లకే చేయూత దరఖాస్తుల స్వీకరణ**

**ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న వృద్ధాప్య పింఛన్లకు లభించని అనుమతి**

**3,692 మంది వృద్ధుల దరఖాస్తులకు మొండిచేయి**




**హనుమకొండ:** రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు నూతన చేయూత పింఛన్ల మంజూరుకు కసరత్తు ప్రారంభించి, అర్హుల నుంచి దరఖాస్తుల స్వీక రణ కు శ్రీకారం చుట్టింది. అయితే ఈ నిర్ణయం ఏళ్ల తరబడి పింఛన్ల కోసం నిరీక్షిస్తున్న వేలా దిమంది వయోవృద్ధులకు తీవ్ర నిరాశనే మిగిల్చింది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ఏడు రకాల పింఛన్లకు మాత్రమే దరఖా స్తులు స్వీకరిస్తుండగా, వృద్ధాప్య పింఛన్లను ఈ జాబితాలో చేర్చకపోవడంతో వృద్ధుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.గతంలో వృద్ధాప్య పింఛను వయోపరిమితిని తగ్గించి నప్పటికీ అనేక మంది అర్హులకు అవకాశం దక్కలేదు. ఆన్‌లైన ఐడీలు ఓపెన్ కాకపోవడంతో జిల్లావ్యాప్తంగా వేలాది మంది అర్హులైన వృద్ధు లు అప్లై చేసుకోలేకపోయారు. ప్రభుత్వం మారిన తర్వాతైనా తమకు అవకాశం వస్తుందని భావించిన ప్రస్తుతం మళ్లీ కొత్తగా అప్లై చేసు కునే అవకాశం ఇవ్వకపోవడంతో వారి ఆశలు అడియాసలయ్యాయి.

## రైతులపై బీఆర్ఎస్ దొంగ ప్రేమ..

# మేం చేసి చూపించాం



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే విడతలో రూ.20,617 కోట్లు మాఫీ చేసిందని వెల్లడికేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధారమైన విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ ప్రక్రియ అత్యంత పేలవంగా సాగిందని ఆయన ఆరోపించారు. రైతు రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీ నేతలకు లేదని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వ వైఫల్యాలను ఆయన గణాంకాలతో సహా వివరించారు. 2014లో మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చినప్పటికీ, లక్ష రూపాయల రుణమాఫీని బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకేసారి అమలు చేయలేకపోయిందని గుర్తుచేశారు. నాలుగేళ్ల పాటు విడతల వారీగా నిధులు విడుదల చేయడంతో రైతులపై అదనంగా రూ. 2,630 కోట్ల వడ్డీ భారం పడిందని తెలిపారు. మంది రైతులకే వర్తింపజేసి, మిగిలిన రూ. 8,379 కోట్ల బకాయిలను పూర్తిగా ఎగ్గొట్టారని విమర్శించారు. పదేళ్ల పాటు రైతులను నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ నేతలు, వారిపై కపట ప్రేమ చూపించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.

## జహీరాబాద్ స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి

# రూ. 15 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

**నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ వీడియో**



**హైదరాబాద్ :** నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న శ్రీధర్ బాబుతెలంగాణ పారిశ్రామిక రంగానికి జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ఒక కొత్త ఊపునివ్వనుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ స్మార్ట్ సిటీ పూర్తి స్థాయిలో అందు బాటులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. 3,245 ఎకరాల భారీ విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్న ఈ స్మార్ట్ సిటీ ద్వారా సుమారు రూ. 15 వేల కోట్ల పెట్టుబడు లను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకు న్నట్లు చెప్పారు.ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మం త్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య-పరిశ్ర మల మంత్రి పీయూష్ గోయెల్‌లు సం యుక్తంగా నిర్వహించిన 'నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్' వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి శ్రీధర్‌బాబు సచివాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నింటినీ 2028 మార్చి నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) విధానంలో జరుగుతున్న ఈ పనులను గడువులోగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించామని వివరించారు.ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో తెలంగాణ ప్రభుత్వ వాటా 51 శాతం ఉండగా, మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తోందని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇదే క్రమంలో, 'భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన' (భవ్య) కింద కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణకు కేటాయించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్‌ను ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు కోరారు.

## మిత్ షాపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

# తీవ్ర విమర్శలు

**తాను ఎమ్మెల్యే అయ్యే నాటికి అమిత్ షా చిన్నపిల్లాడు**



**న్యూఢిల్లీ :** బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయానికి అమిత్? షా ఇంకా పుట్టలేదని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ నేతల పాత్రను గుర్తుచేస్తూ, దేశభక్తి గురించి తమకు పాఠాలు చెప్పే హక్కు బీజేపీకి లేదని వ్యాఖ్యనించారు. దక్షిణ గోవాలో నిర్వ హించిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'బీజేపీ పదేపదే గాంధీ కుటుంబం సోనియా గాంధీ గురించి ప్రస్తావిస్తోంది. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికే అమిత్ షా ఇంకా పుట్టలేదు. ఆయన వయసెంత 57 లేదా 58 ఏళ్లా 56-58 ఏళ్ల వయసున్న నాయకులు మాకు దేశభక్తి గురించి చెబుతున్నారు. గాంధీజీ తన జీవితాన్నే దేశ స్వాతంత్ర్యం కోసం అంకితం చేశారు. నెహ్రూ 14 ఏళ్ల పాటు జైలులో గడిపారు. అలాంటి చరిత్ర కాంగ్రెస్‌కు ఉంది. దేశ స్వాతంత్ర్యం కోసం తమ నాయకులు పోరాడారు. మరి బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి ఏ నాయకుడు స్వాతంత్ర్యం కోసం పోరాడారు? దేశభక్తి ఉంటే ఐక్యత గురించి బీజేపీ మాట్లాడాలి. ప్రజలను విడదీయడం, ఘర్షణలకు కారణమవడం దేశభక్తి కాదు. మత సామరస్యం, లౌకికవాదం, ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేయడమే నిజమైన దేశభక్తి' అని ఖర్గే వ్యాఖ్యానించారు.

## మత్స్యకారుల గల్లంతు ఘటనపై

# సీఎం చంద్రబాబు ఆరా

- ఆగస్టు 3న వేటకు వెళ్లి తిరిగిరాని 8 మంది మత్స్యకారులు
- కోస్ట్ గార్డ్, మత్స్యశాఖ సమన్వయంతో గాలింపు ముమ్మరం
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



**కోనసీమ జిల్లా:** మత్స్యకారులు వున్న బోటు సముద్రంలో గల్లంతయిన ఘటనపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఇవాళ సీఎంఓ అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, గాలింపు చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన ఎనిమిది మంది మత్స్యకారుల ఆచూకీ లభించేంత వరకు గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలంలోని ఓడలరేవు, దుమ్ములపేట, వాసలతిప్ప గ్రామాలకు చెందిన 8 మంది మత్స్యకారులు ఆగస్టు 3వ తేదీ ఉదయం 10 గంటలకు ఓడలరేవు జెట్టి నుంచి చేపల వేటకు సముద్రంలోకి వెళ్లినట్లు అధికారులు సీఎంకు వివరించారు. బయలుదేరిన గంట తర్వాత, అంటే ఉదయం 11 గంటల వరకు వారు తమ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడారని, ఆ తర్వాత నుంచి వారి నుంచి ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు. వారి బోటులో వీహెచ్ఎఫ్ సెట్‌తో పాటు వ్యక్తిగత మొబైల్ ఫోన్లు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

## కేబీఆర్ చుట్టూ వన్ వే.. వాహనదారులకు సీపీ సజ్జనార్

# కీలక సూచనలు




**హైదరాబాద్, ఆగస్టు 18 :** సిటీ ప్రాజెక్టులో భాగంగా రూ.1300 కోట్ల వ్యయంతో కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లైఓవర్‌ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. ఈ పనులు త్వరగా పూర్తి చేసేందుకు ఈ రోజు నుంచి ఈ పార్కు చుట్టూ వన్ వే చేశామని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో చాలామంది ప్రజలు సంతోషిస్తున్నారని తెలిపారు. కేబీఆర్ పార్క్ వద్ద హైదరాబాద్ సీపీ సజ్జనార్ మీడి యాతో మాట్లాడారు. వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూ స్తాం..రెండు చోట్ల కాస్త ఇబ్బంది కలుగుతోందని.. దాన్ని కూడా క్లియర్ చేస్తామని సీపీ సజ్జనార్ వెల్లడించారు. ట్రాఫిక్ పోలీసులు ఇచ్చిన సూచనలు పాటిస్తూ వాహనదారులు ముందుకెళ్లాలని సూచించారు. నాలుగు షిఫ్ట్‌లలో అధికారులు పనిచేస్తూ వాహనఅధికారులు ఇక్కడ ఉండి క్షేత్రస్థాయిలో విధులు దారు లకు ఇబ్బంది కలగకుండా చూస్తారని తెలిపారు. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ జోన్లకి సంబంధించిన అధికారులు ఇక్కడ ఉండి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ వన్ వే విధానం కోసం ప్రజలందరూ సహకరించాలని హైదరాబాద్ సిటీ పోలీస్ తరఫున విజ్ఞప్తి చేశారు. బస్టాప్‌లకు సంబంధిచి ఆర్టీసీ ఎండీతో మాట్లాడామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన తహారాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సదయ్య



**ప్రజావాణి శాయంపేట** కాటం తిరుపతిరెడ్డి తన కుమారుడు రవీందర్ రెడ్డి కలిసి తహరాపూర్ శివారులోని 107 సర్వే నంబర్ కొడిశలకుంట దగ్గర భూమిని క్రషర్ కొరకు 40 సంవత్సరాల క్రితం 60 వేల రూపాయలకు గుత్తాగా అందాద రెండు ఎకరాలు కొని పహానిలో ఎంత ఉంటే అంత మూడు ఎకరాలు అక్రమంగా దొంగ కాగితాలు సృష్టించి పట్టా చేసుకునీ కట్టను మరియు దారిని ఆక్రమించుకొని దళిత రైతులమైన మాకు దారి లేకుండా చేసిన విషయం గూర్చి ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో కాటం తిరుపతి రెడ్డి రవీందర్ రెడ్డి లపై చట్టపరమైన చర్యలు తీసుకొని దళితులమైన మాకు న్యాయ చేసి కట్టపై క్రషర్ ర్యాంపు నిర్మించి దారి లేకుండా చేసిన వారిపై మరియు దళిత రైతులమైన మా దారీ ఆక్రమించుకొని మమ్ములను దారి నుండి పోనీయకుండా చేస్తూ తిరుపతిరెడ్డి రవీందర్ రెడ్డి లు గతంలో సర్వే చేయిస్తే అప్పుడు వచ్చిన సర్వే యర్ ఎవరి భూమికి వారికి హద్దులు పాతి నక్ష గీసి వెళ్ళినారు కానీ మళ్లీ అక్రమంగా దొంగ కాగితాలు సృష్టించి తిరుపతి రెడ్డి రవీందర్ రెడ్డి మళ్లీ కావాలని సర్వే చేయించుకొని దారి మరియు కట్ట ను పోవాలని అమ్ముకొని పోవాలని చూస్తున్నారు వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. రేణికుంట్ల సదయ్య మరియు కొమ్ముల మల్లయ్య మరియు తహరాపూర్ దళిత రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు

# ఆత్మకూరు మండలం నీరుకుళ్లలో అంబేద్కర్ యువజన సంఘానికి నూతన కార్యవర్గం





**ఆత్మకూరు:** మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో గత 30 ఏళ్లుగా గ్రామంలోని ప్రతి కార్యక్రమంలో ముందుండి నడిపిస్తున్న అంబేద్కర్ యువజన సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం గౌరవ అధ్యక్షులుగా అర్షం విజయలక్ష్మి (పేట ఉపాధ్యాయురాలు, పదవీ విరమణ), కవాటి భిక్షపతి (సైన్యం, పదవీ విరమణ), అర్షం దశరథం, అర్షం బాలరాం, అర్షం రాజుకర్‌లను ఎన్నుకున్నారు.గౌరవ సలహా దారులుగా అర్షం జనార్ధన్ (ఉపాధ్యాయుడు), అర్షం రాజేంద్రప్రసాద్ (ఉపాధ్యాయుడు), అర్షం దశరథం (ఉపాధ్యాయుడు), అర్షం భిక్షపతి వ్యవహరించనున్నా రు.అధ్యక్షులుగా అర్షం సునీల్, ఉపాధ్యక్షులుగా అర్షం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా కొంగర నరేష్, కార్యనిర్వహణ అధ్యక్షుడిగా ఆర్. శివరాజ్, కోశాధికారిగా అర్షం రాజు (కోళ్ల పెంపకం) ఎంపికయ్యారు.సహాయ కార్యదర్శులుగా నడ్డునూరి రాజు, అర్షం పవన్, సాంస్కృతిక కార్యదర్శులుగా కొమ్ముల శరత్, నగరపు మొగిలి బాధ్యతలు చేపట్టనున్నారు.కార్యవర్గ సభ్యులుగా అర్షం సుమన్, అర్షం సురేష్, నగరపు సాయిరాం, అర్షం జితేందర్, నగరపు రమేష్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధికి, గ్రామ ప్రజల సంక్షేమానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. సంఘం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు గ్రామంలోని సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటామని పేర్కొన్నారు.

# అర్పణపల్లిలో 'పులి' కలకలం.. పాదముద్రలపై అటవీశాఖ తనిఖీలు!

- లభ్యమనవి అడవి పిల్లి అడుగుజాడల్లా ఉన్నా.. ఇప్పుడే తేల్చి చెప్పలేమన్న అధికారులు?
- పై అధికారుల పర్యవేక్షణలో ల్యాబ్ టెస్ట్ అనంతరం పూర్తి వివరాలు వెల్లడి.
- ఆందోళన వద్దు.. ప్రజలకు అటవీశాఖ భరోసా.





**కేసముద్రం, ఆగస్టు 18, ప్రజావాణి.**
కేసముద్రం మడలంలోని అర్పణపల్లి గ్రామ పరిసరాల్లో 'పులి' సంచరిస్తోందంటూ నిన్న వెలువడిన సమాచారం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.ఈ నేపథ్యంలో అటవీశాఖ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. అక్కడ లభ్యమైన కాలి ముద్రలు ప్రాథమికంగా 'అడవి పిల్లి' (జంగల్ క్యాట్) అడుగుజాడలను పోలి ఉన్నప్పటికీ.. ఖచ్చితంగా అదే జంతువు అని ఇప్పుడే నిర్ధారించలేమని అధికారులు స్పష్టం చేశారు. పై అధికారుల పర్యవేక్షణలో ఈ పాదముద్రలను ల్యాబ్ టెస్ట్ (శాస్త్రీయ విశ్లేషణ) చేయించిన తర్వాతే పూర్తి నిజానిజాలను గ్రామ ప్రజలకు అధికారికంగా తెలియజేస్తామని అధికారులు వెల్లడించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**అసలేం జరిగిందంటే..?**
గ్రామ పరిధిలోని కంపార్ట్‌మెంట్ 1134 లో గల భూమి గంధం శ్రీనివాస్ (వార్డు నెంబర్) భూమిని గండికోట కుమార్ కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. పొలంలో కోతుల బెడదను నివారించడానికి కుమార్ ప్రతిరోజు అక్కడ ఒక కుక్కను కట్టేస్తుంటాడు. నిన్న సాయంత్రం 5:30పీఎం గంటల ప్రాంతంలో రోజులాగే కుక్కను విప్పడానికి వెళ్లిన కుమార్.. అక్కడ ఒక వన్య ప్రాణిని చూసి పులి అయి ఉంటుందని భావించాడు. ఈ సమాచారంతో గ్రామస్థులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.



**రంగంలోకి దిగిన అటవీశాఖ.. నిశిత పరిశీలన, ఫోటోల సేకరణ.**
సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ అధికారులు అత్యంత వేగంగా స్పందించారు. బి.యాకూబ్, ఎం. నరేందర్ నేతృత్వంలోని సిబ్బంది మంగళవారం ఉదయమే ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులు రాజు, ఉపలయ్య, సూరయ్య, గ్రామస్తులు వార్డు నెంబర్ గంధం శ్రీనివాస్, ముజాహిద్, గండికోట కుమార్‌లతో కలిసి అటవీ ప్రాంతాన్ని, పొలాల గట్లను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో పొలంలో పడిన వన్యప్రాణి కాలి ముద్రలను అధికారులు నిశితంగా పరిశీలించి, ప్రతి కోణంలోనూ ఫోటోలు తీసుకున్నారు.

**ల్యాబ్ టెస్ట్ తర్వాతే తుది నిర్ధారణ..అధికారులు.**
ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అటవీ అధికారులు మాట్లాడుతూ...ఈ పాదముద్రలు చూడటానికి అడవి పిల్లి అడుగుల వలె ఉన్నాయి. కానీ, ప్రజల రక్షణే మాకు ముఖ్యం కాబట్టి.. ఖచ్చితంగా అదే జంతువు అని మేము ఇప్పుడే తేల్చి చెప్పలేము. ఈ పాదముద్రల ఫోటోలను, లభ్యమైన ఆధారాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం. పై అధికారులు వీటిని ల్యాబ్ టెస్ట్ (శాస్త్రీయ పరీక్షలు) చేయించి, నిపుణులతో విశ్లేషించిన తర్వాతే అది ఏ జంతువు అనే దానిపై పూర్తి స్పష్టత ఇస్తారు. ఆ తుది నివేదిక రాగానే గ్రామ ప్రజలకు స్వయంగా పూర్తి వివరాలు తెలియజేస్తాం. అప్పటివరకు ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దు అని భరోసా ఇచ్చారు.అధికారులు స్వయంగా రంగంలోకి దిగడం, శాస్త్రీయంగా పరీక్షలు జరిపి నిజానిజాలు తేలుస్తామని చెప్పడంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. వన్యప్రాణుల సంచారంపై ఎలాంటి అనుమానాస్పద సమాచారం వచ్చినా నేరుగా తమకు తెలపాలని అధికారులు కోరారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**--- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు**



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 18:**
సమానత్వం, సామాజిక న్యాయం, వీరోచిత పోరాటానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు జ్యోతి ప్రజ్వలన చేసి, సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. 1650 ఆగస్టు 18న సాధారణ కుటుంబంలో జన్మించిన సర్వాయి పాపన్న గౌడ్ అసాధారణ సాహసం, ధైర్యంతో గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని ప్రజలకు మెరుగైన పాలన అందించారని పేర్కొన్నారు. ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకుంటూ ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణమన్నారు.బీసీ సంఘాల నాయకుల విజ్ఞప్తి మేరకు భవిష్యత్తులో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మండల, గ్రామ స్థాయిల్లోనూ అధికారికంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి, ఏ వో బండి ప్రకాష్ వివిధ శాఖల జిల్లా అధికారులు, బీసీ సంఘాల నాయకులు,బాలసాని వెంకటేశం బాలసాని కొమురయ్య బి సి నాయకుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 376వ. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.

**-మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసిన గౌడ్ కులస్తులు.**



**నసురుల్లాబాద్ ఆగస్టు 18 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో మంగళవారము 376వ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సబండం వర్గాల ప్రజలు ఏకమై పోరాడితేనే బహుజన రాజాధికారం సాధించవచ్చని నిరూపించిన తెలంగాణ తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. గౌడ్ సంఘం నాయకులు అన్నారు. పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గౌడ్ సంఘం కులస్తులు పూలమాలలు వేసి నివారాలపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెత్తనం దారులు జమినాదారుల అర వాచకాలను ఎదిరించినందుకు సామాజిక సమానత్వం సాధించినందుకు పోరాడమే భావించి వేలాదిమంది దళిత, బహుజలను ఏకం చేసి రాజాధికారం సాధించిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సామాన్య కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడ్ మొగల్ చక్రవర్తులను ఓడించి గోల్కొండ కోటపై విజయ పతాకం ఎగరవేసిన తొలి బహుజన వీరుడుగా చరిత్రలో నిలిచారని అన్నారు.ఆయన పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలాస లో అత్యంత ప్రమాదకర మైన భారీ శ్వేత నాగు దర్శనము .

**శ్వేత నాగుపామును బంధించిన స్నేక్ క్యాచర్.. ఓంకార్ త్యాడి**



**పలాస ప్రజావాణి ప్రతినిధి**
శ్రీకాకుళం జిల్లాలోని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల అన్నపూర్ణ ఆశ్రమం వీధి శివ జ్యోతి ఇంటి సమీపాన అత్యంత ప్రమాదకరమైన భారీ శ్వేతనాగు దర్శనము ఇచ్చింది . దీంతో
కాశిబుగ్గ చిన్న బ్రాహ్మణ వీధికి చెందిన స్నేక్ క్యాచర్ ఓంకార్ త్యాడి తన నైపుణ్యంతో చాకచక్యంగా మంగళవారం మధ్యాహ్నం పట్టుకున్నారు.. గత కొద్ది రోజులుగా ఎలుకల కోసం తిష్ట వేసిన ఆ శ్వేత నాగు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుంది.. స్నేక్ క్యాచర్ ఓంకార్ త్యాడి ఇటీవల పలాస రైల్వే స్టేషన్,టి టి ఈ కార్యాలయం వద్ద అలాగే పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పలు ప్రాంతాల్లో వందలాది పాములను పట్టుకొని అడవుల్లో విడిచి పెడుతూ పలువురు ప్రశంసలు అందుకుంటున్నారు. ఈస్టన్ గార్డ్ వైల్డ్ లైన్ సొసైటీలో సభ్యునిగా అటవీ శాఖకు అనుబంధంగా ఈయన సేవలు అందిస్తున్నారు.. ఈయన చేసిన సేవలు ఆ సొసైటీలో నమోదు అవుతూ ఉన్నాయి. ఈనెల 14వ తేదీతో ఆయన సర్వీసు పూర్తి అవుతుండడంతో దాన్ని మళ్లీ రెన్యువల్ చేసుకునేందుకు పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్, ఆర్డిఓ అప్పలరాజు ఈయన సేవలను పొడిగించవలసిన అవసరము ఎంతైనా ఉన్నదని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ఓంకార్ త్యాడి నిరుద్యోగి ఉంటూనే అనేక సేవా కార్యక్రమాలు ఉచితంగా అందిస్తున్నాం పట్ల జంతు ప్రేమికుల సంఘ సభ్యులు హనుమంతు మురళీమోహన్, లలిత కళారంజిని అధ్యక్ష కార్యదర్శులు, అలాగే ఉద్దాన సాహితీ సంస్కృతిక, సభ్యులు త్యాడి కృషిని కొనియాడుతూ సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపించారు...

# కల్యాణలక్ష్మికి,షాది ముబారక్ ను పాతరేస్తారా..

**-రేవంత్ సర్కార్ తీరుపై భగ్గుమన్న శేర్లింగంపల్లి బీఆర్ఎస్ శ్రేణులు**
**-పీజేఆర్ స్టేడియం నుంచి జాతీయ రహదారి వరకు భారీ ర్యాలీ**
**-తులం బంగారం ఆశ చూపి నిలువునా మోసం చేశారని ఆగ్రహం**
**-పథకాలను తక్షణమే కొనసాగించాలని డిమాండ్.. చేస్తూ సీఎంపై నిప్పులు చెరిగిన మహిళలు**




**శేరిలింగంపల్లి,ఆగస్ట్18(మన సమగ్ర ప్రజావాణి):-**
పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసానిచ్చే కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్,పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలిపివేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు,ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామంటూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.ఇప్పుడు ఆ హామీని నెరవేర్చకపోగా,దశాబ్ద కాలంగా అమలవుతున్న కల్యాణలక్ష్మిని సైతం అటకెక్కించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణారావు దిశానిర్దేశంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో చందానగర్,హఫీజ్‌పేట్ డివిజన్ల పరిధిలో మాజీ కార్పొరేటర్ రంగా రావు,మిద్దెల మల్లారెడ్డి,పారినంది శ్రీకాంత్,రామకృష్ణ గౌడ్,సంగారెడ్డి,కార్తిక్ రాయల,పొట్ట నరేందర్ యాదవ్,విజయ్ రెడ్డి,అల్లఉద్దీన్,జనార్దన్ గౌడ్,రాజు మొదలగు శేర్లింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో పీజేఆర్ స్టేడియం నుంచి 65వ నంబరు జాతీయ రహదారి (ఎన్ హెచ్ - 65) వరకు భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు.తులం బంగారానికి ఆశపడి,కేసీఆర్‌ను కోల్పోయాం!గత కేసీఆర్ ప్రభుత్వంలో నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్ష రూపాయలకు పైగా ఆర్థిక సాయం అందేదని,కానీ ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఆ పథకాలకు మంగళం పాడి పేదలను మోసం చేస్తోందని నాయకులు విమర్శించారు.ఈ ర్యాలీలో పాల్గొన్న మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని తీవ్రంగా ఎండగట్టారు. తులం బంగారానికి ఆశపడితిమి,కేసీఆర్ ప్రభుత్వాన్ని వదులుకుంటిమి అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.పేదింటి ఆడబిడ్డ గెలవాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను యథాతథంగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.ర్యాలీ ఆసాంతం కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా చేసిన నినాదాలతో హోరెత్తింది. కల్యాణలక్ష్మి పథకాలను పునరుద్ధరించని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని మహిళలు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు పలు నినాదాలు చేసారు. రేవంతు.. ఓ రేవంతు.. నిన్ను గద్దె దించుడు మహిళల వంతు,కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కొనసాగాలి.. పేదింటి ఆడబిడ్డ గెలవాలి, కాంగ్రెస్ సర్కార్ ఆయా.. షాదీ ముబారక్ గయా,రేవంత్ కా కమాల్.. షాదీ ముబారక్ డమాల్,కాంగ్రెస్ సర్కార్ జానా.. ఫిర్ షాదీ ముబారక్ ఆనా,సీఎంగా కేసీఆర్ మళ్లీ రావాలి.. కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలి.అంటూ ప్లకార్డులు చేతబూని హిందీ,తెలుగు భాషల్లో నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపై కదం తొక్కారు.కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను తక్షణమే కొనసాగించకపోతే ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ భారీ ర్యాలీలో రాజన్న,ప్రకాష్,సలీం,ప్రమోద్,చందర్ రావు,నగేష్ రెడ్డి,శభన,అంజి యాదవ్,శేఖర్ ముదిరాజ్, బాబా,సునీత,అనంత రెడ్డి,మల్లేష్,ఉపేందర్,ముజాహిద్,గిరి, మొదలగు, ముఖ్య నాయకులు, మహిళలు,పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com